ప్రజాశక్తి

శనివారం 13 డిసెంబర్ 2025

5

పార్వతీపురం మన్యం

నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - వీరఘట్టం

జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశానికి సంబంధించి ఈనెల 13న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఎంఇఒ-2 ఆర్.ఆనందరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరఘట్టంలోనే జిల్లా పరిషత్తు బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహించనున్నామని, సుమారు 285 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఉదయం 10 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, హాల్ టికెట్, ఆధారు, బ్లూక్ ఇంకు బాల్ పెన్ పరీక్షకు హాజరు కావాలని విద్యార్థులను కోరారు.

కలెక్టరేట్ వద్ద బైఠాయించిన అంగన్‌వాడీలు

కదం తొక్కిన అంగన్‌వాడీలు

- మంత్రి సొంత జిల్లాలో పోలీసుల నిర్బంధం
- అడగడుగునా ఆటంకం.. అయినా వెనక్కి తగ్గని వైనం
- భారీ ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి - పార్వతీపురం

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు కదం తొక్కారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అంగన్వాడీలు కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా ఆటంకం కల్పించారు. జిల్లాలోని పది ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు జిల్లా కేంద్రానికి బయలు దేరగ పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులను ముందస్తుగా నిర్బంధించారు. సాలూరు, పాచిపెంట, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం, పాలకొండ ప్రాజెక్టుల పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాకు బయలుదేరారు. రాష్ట్రంలో మిగిలిన జిల్లాల్లో ఎక్కడా పోలీసుల నిర్బంధం లేనప్పటికీ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి సొంత జిల్లాలో మాత్రం పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలను ఎక్కడికక్కడ నిరోధించారు. బస్సుల రాకపోకలను నిలిపివేశారు. అయినా సరే అంగన్వాడీ డ్రెస్ కోడ్‌లో రాకుండా సాధారణ మహిళల మాదిరిగా కార్యకర్తలు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయం నుంచి భారీ ర్యాలీ తో కలెక్టరేట్‌కు చేరారు. టౌన్ సిఐ ఆధ్వర్యాన పోలీసులు కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున మొహరించారు. కలెక్టరేట్ లోపలికి ప్రవేశించకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో మెయిన్ గేటు దగ్గరే రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు అమరవేణి, కార్యదర్శి జ్యోతిలక్ష్మి ఆధ్వర్యాన అంగన్వాడీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలనుద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ వి.ఇందిర, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరవేణి, జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు చేయాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలని కోరారు. 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. 2023లో 42 రోజులు సార్వత్రిక సమ్మె చేశామని, 2024 జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ఇంకా 1810 మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చలేదని చెప్పారు. పదో తరగతి పాసైన మినీ అంగన్వాడీలను కూడా అప్‌గ్రేడ్ చేయలేదన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్ ప్రమోషన్లలో రాజకీయం జోక్యం వల్ల అర్హులకు ప్రమోషన్లు ఇవ్వడం లేదని చెప్పారు. కేంద్రాల నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచేయకపోవడం వల్ల ఫేస్ యాప్, ఆన్లైన్ వర్కులు చేయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఫ్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం పూట ఇస్తున్న స్నాక్స్ ఆపేశారని చెప్పారు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం డిఆర్ఒ కె.హేమలతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి జి.వెంకటరమణ, నాయకులు హేమాప్రభ, వి.రామలక్ష్మి, గౌరిమణి, సత్యవతి, గౌరమ్మ, సరళ, సరోజ, బి.లక్ష్మి, కె.దాలమ్మ, సావిత్రి, పార్వతి, గౌరీశ్వరి, పార్వతి దేవి, శారద, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించండి : సిపిఎం

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగిన ధర్నాకు జిల్లాలో పోలీసులు ఉదయం నాలుగు గంటల నుంచి నాయకుల ఇళ్లకు వెళ్లి అరెస్టులు చేయడం, అంగన్వాడీ కార్యకర్తలను మధ్యలోనే బస్సులు దింపివేయడం, ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రజలంతా ఖండించాలని సిపిఎం కోరింది. గత ప్రభుత్వ హయాంలో 42 రోజులు సమ్మె సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సహా టిడిపి నాయకులంతా అంగన్వాడీ సమ్మె వద్దకు వెళ్లి మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీతాలు పెంచుతామని, సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీలు ఇచ్చారని, ఇప్పటివరకు హామీలు అమలు చేయకపోవడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు అన్నారు. వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తల పోరాటానికి సిపిఎం పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు

అంగన్వాడీలపై ప్రభుత్వ నిర్బంధం మానుకోవాలి

పాచిపెంట : అంగన్వాడీలపై ప్రభుత్వ నిర్బంధం మానుకోవాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎన్.బంగారమ్మ, సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు ఆటోలపై వస్తున్న అంగన్‌వాడీలను పోలీసులు సాలూరు మండలం జీగిరాం వద్ద అడ్డుకొని దించివేయడం సరైంది కాదని, పోలీసులు ఇటువంటి నిర్బంధ ఆలోచనలు మానుకోవాలని, నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరని అన్నారు. ఇప్పటికైనా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు కె.శ్రీతి, దేవరత్నం, జ్యోతి, థెరిసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి మన్మధరావు

బలిజిపేట : సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ ధర్నాకు బయలుదేరిన అంగన్వాడీలను బలిజిపేట మండలం బర్లి వద్ద బస్సులో ఉన్న అంగనవాడీలను పోలీసులు దింపేశారు. పోలీసులు ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడడడం దారుణమన్నారు.

అంగన్‌వాడీలు అడ్డుకోవడం అన్యాయం

కొమరాడ : ధర్నాకు వెళ్తున్న అంగన్వాడీలను అడ్డుకోవడంతో పాటు నాయకులను ముందస్తు ఇళ్ల వద్ద నిర్బంధించి అరెస్టులు చేయడంపై సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి శివిని వద్ద పోలీసులు అడ్డుకున్నారు. మరికొంతమంది అంగన్వాడీ సిబ్బంది బస్సులో వస్తుండగా వారిని బస్సులో నుంచి దిగించేశారు. కూనేరు వద్ద కూడా బస్సులు మూడు గంటల పాటు నిలిపివేసి అంగన్వాడీ యూనియన్ నాయకులు మల్లేశ్వరమ్మ, శిరీష, మోహినితో పాటు పలు అంగన్వాడీ సిబ్బందిని అడ్డుకున్నారు.

కలెక్టరేట్ వద్ద మొహరించిన పోలీసు బందోబస్తు

ధర్నాను అడ్డుకునేందుకు బస్సులు నిలుపుదల

మన్యం జిల్లా కలెక్టరేట్‌కు అంగన్వాడీలు ధర్నాకు వెళ్తున్న నేపథ్యంలో అధికారులు బస్సులు నిలిపివేయడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కోనేరు నుంచి పార్వతీపురం వెళ్లే మూడు బస్సులను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కూనేరు వద్ద అధికారులు నిలిపివేశారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి పార్వతీపురం వెళ్లాల్సిన ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బస్సు ఎందుకు నిలుపుదల చేశారని ప్రయాణికులు అడగడంతో అధికారులు నిలుపుదల చేశారని ఆర్టీసీ సిబ్బంది చెప్పడంపై ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు ధర్నాకు వెళ్లకుండా అడ్డుకునేందుకు బస్సులు ఇలా అక్రమంగా నిలిపివేయడం సరైన పద్ధతి కాదని ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు అధికారులు 12 గంటల సమయంలో బస్సులను నడపడంతో ప్రయాణికులు ఆవేదనతో పార్వతీపురం వెళ్లారు.

సీతంపేట : పార్వతీపురం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపేందుకు వెళ్తున్న అంగన్‌వాడీలను కుసిమ జంక్షన్ వద్ద పోలీసులు బస్సులను నిలిపివేసి వారిని ఇళ్లకు పంపారు. పోలీసుల చర్యపై అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి దర్శిమి గౌరి, సిఐటియు నాయకులు భాస్కరరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

సిఐటియు జిల్లా అధ్యక్షులు గృహనిర్బంధం

పాలకొండ : అంగన్వాడీల ధర్నాలో పాల్గొనేందుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావును శుక్రవారం తెల్లవారుజాము 4గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడీ సమ్మె శిబిరాల వద్ద మద్దతుగా వచ్చి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీలు ఇచ్చారని, నేటికీ వేతనాలు పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలు ఉపయోగించడాన్ని మానుకొని సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

గృహనిర్బంధంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు

ర్యాలీగా కలెక్టరేట్‌కు వెళ్తున్న అంగన్‌వాడీలు

కొమరాడలో బస్సులను నిలిపివేయడంతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మక్కువ, బలిజిపేటలో పోలీసుల అడ్డగింతతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

హక్కుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలి : జెసి

ప్రజాశక్తి - పార్వతీపురం

ప్రతి పౌరుడు వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకోవాలని, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ నిర్వహణపై సంబంధిత అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత లేని వస్తువులు, సేవల వల్ల మోసపోతే తక్షణమే ఫిర్యాదు చేయాలని, చట్టం వినియోగదారులకు కవచం లాంటిదని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల్లో వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో మోసపోకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఫిర్యాదుల కోసం కోర్టులకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఆన్ లైన్ ద్వారానే చేయవచ్చని సూచించారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, 'వినియోగదారుల రక్షణ చట్టం-2019' లోని ముఖ్యాంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి వీలుగా వక్తృత్వ పోటీలు, క్విజ్ కార్యక్రమాలు, అవగాహన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా కల్తీ ఆహార పదార్థాలను గుర్తించడం, తూనికలు-కొలతలలో మోసాలను నివారించడం, సైబర్ మోసాలపై అవగాహన కల్పించే స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వినియోగదారుల్లో మార్పు రావాలని, ఈ వారోత్సవాల ద్వారా ఆ మార్పు కనిపించాలని జేసీ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బి.అశోక్, వాణిజ్య పన్నుల శాఖ సహాయ కమిషనర్ వి.గజలక్ష్మి, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పి.వి.రంగారెడ్డి, డిఐఈఓ వై.నాగేశ్వర రావు, డిఇఓ పి.బ్రహ్మాజీ రావు, ఆహార భద్రత అధికారి ఎం.వినోద్ కుమార్ నాయక్, ప్రోగ్రాం మేనేజర్ డా. టి.జగన్మోహన్ రావు, వినియోగదారుల ఫోరమ్ ప్రతినిధులు వి.శ్రీహరి, వి.అన్నపూర్ణమ్మ, పి.సింహాచలం, టి.ప్రభాకరరావు, పి.నాగమణి, టి.జోగారావు, లావణ్య దీప్తి, మన్మధరావు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

విజయనగరం ఉమ్మడి జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం జియ్యమ్మవలస మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన డొంకాడ రామకృష్ణను ఎమ్మెల్యే జగదీశ్వరి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు సమన్వయంతో అంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు రామకృష్ణకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, జిఎంవలస, గుమ్మలక్ష్మీపురం మండలాల టిడిపి అధ్యక్షులు జోగి భుజంగరావు, అడ్డాకుల నరేష్ , వట్టిగడ్డ రిజర్వాయర్ ప్రాజెక్ట్ చైర్మన్ ఎం సత్యం నాయుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి రమాశంకర్, రైతు సంఘం అధ్యక్షులు జి.శ్రీరామ్మూర్తి నాయుడు, చినమేరంగి, బిజెపురం పిఎసిఎస్ అధ్యక్షులు రెడ్డి బలరాం స్వామి నాయుడు ,స్వాములు మాస్టారు, టిడిపి సీనియర్ నాయకులు లంక గోపాలం, దాసర రామారావునాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకృష్ణను అభినందిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

పారదర్శకంగా సరుకులు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

ప్రతి చౌకధరల దుకాణంలో సరుకులు సమయానికి ఉంచాలని, నమోదు చేసిన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి రేషన్ డీలర్లకు స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎఫ్‌పి షాపు డీలర్లతో జెసి శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న నాణ్యమైన బియ్యం, సరుకుల పంపిణీలో, నాణ్యత పట్ల కార్డుదారులు సంతృప్తి చెందేలా సేవలు అందించాలన్నారు. ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా కార్డుదారుల నుంచి స్పందన తీసుకుంటుందని, ఇందులో ఎటువంటి ఫిర్యాదులు అందకుండా సేవలు అందించాలని సూచించారు. పిడిఎస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచేలా పనిచేయాలని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి యశ్వంత్‌కుమార్‌రెడ్డి

సకాలంలో ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్ డెలివరీ కావాలి

వినియోగదారుల ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేయాలని జెసి యశ్వంత్ కుమార్ రెడ్డి గ్యాస్ ఏజెన్సీ డీలర్లకు స్పష్టం చేశారు. గ్యాస్ డెలివరీని ఉచితంగా చేయాల్సి ఉన్నప్పటికీ, చార్జీలను వసూలు చేస్తే ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. గ్యాస్ డీలర్లతో జెసి సమీక్షించారు. గ్యాస్ సిలిండర్ల నిల్వ, పంపిణీలో జాప్యం లేకుండా చూడటం, ఉజ్వల లబ్ధిదారులకు సకాలంలో సేవలందాలన్నారు. తనిఖీ సమయంలో రికార్డులు, నిల్వలు పక్కాగా ఉండాలని, లేదంటే చర్యలు తప్పవని అన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బి.అశోక్, సీఎస్డీటీలు, జిల్లాలోని ఎఫ్.పీ షాపుల డీలర్లు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల వద్ద ధరల పట్టిక బోర్డులు ఉండాలి

ప్రతి దుకాణం వద్ద ధరల పట్టిక బోర్డు ఉండాలని జెసి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ధరల స్థితిగతులు, తూనికల కొలతల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ధరల నియంత్రణపై రోజువారీ మార్కెట్ పర్యవేక్షణ వుండాలని అన్నారు. ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయించిన, తూకం యంత్రాల ట్యాంపరింగ్ జరగకుండా ఎప్పటికప్పుడు లీగల్ మెట్రాలజీ, పౌర సరఫరాల అధికారులు తనిఖీ చేయాలన్నారు. కృత్రిమ కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.

విమర్శల వెల్లువ

. ఈ సమావేశానికి రావాలని లీగల్ మెట్రాలజీ, పౌరసరఫరా శాఖ అధికారులు, పట్టణంలో ఉన్న వాణిజ్య సముదాయాలు యజమానులకు సమాచారం పూర్తిస్థాయిలో అందించలేదు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సమావేశంలో పట్టణ పరిధిలో ఉన్న కొందరు వ్యాపారస్తులు మాత్రమే పాల్గొని మిగతావారు పాల్గొనక పోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఐటిడిఎ పిజిఆర్ఎస్‌కు 15 వినతులు

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ఐటిడిఎలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 15మంది గిరిజనులు హాజరై తమ సమస్యలపై వినతులు సమర్పించారు. ఐటిడిఎ పిఒ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎపిఒ ఎస్‌వి గణేష్, ఇఇ రమాదేవి, డిప్యూటీ డిఇఒ రామ్మోహనరావు, ఉపాధి హామీ ఎపిడి శ్రీహరిరావు, డిపిఎం రమణ, పశు సంవర్ధక శాఖ ఎడి శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సత్యం, డిఇ జగన్నాథరావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో డిఇఒ తనిఖీలు

ప్రజాశక్తి - పార్వతీపురం

జిల్లా విద్యా శాఖాధికారి బ్రహ్మాజీరావు శుక్రవారం స్థానిక జెడ్‌పి హెచ్ఎస్, ఎంఆర్ నగరం ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, పాఠశాలలో ప్రస్తుతం అమలవుతున్న ప్రతిష్టాత్మక 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు తీరుపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. డిఇఒ నేరుగా తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల హాజరు శాతం, వారి క్రమశిక్షణ, బోధనా ప్రమాణాలు, నేర్చు ఫలితాలను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలోని పరిశుభ్రత, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమైన డిఇఒ బోధన నాణ్యతను మరింత మెరుగుపరచడానికి, విద్యార్థుల్లో లెర్నింగ్ అవుట్‌కమ్స్‌ను పెంచడానికి తీసుకోవాల్సిన నూతన బోధనా పద్ధతులను, కార్యాచరణలను సూచించారు. విద్యార్థులతో నేరుగా సంభాషించి, వారి చదువు స్థాయి, లక్ష్యాలు, అవసరాలపై ఆరా తీశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది వందరోజుల ప్లాన్ అమలులో చేసిన కృషిని, ఏర్పాట్లను డిఇఒ అభినందించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను మరింత పటిష్టంగా, సమర్థవంతంగా అమలు చేయాలని, తద్వారా ప్రతి విద్యార్థి నేర్చు ఫలితాలను మెరుగుపరిచేందుకు తక్షణ, కార్యాచరణాత్మక చర్యలు తీసుకోవాలని పాఠశాల అధికారులు, బోధక సిబ్బందిని ఆయన గట్టిగా ఆదేశించారు.

ఎంఆర్‌నగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డిఇఒ

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్‌పి మాధవరెడ్డి

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : ఎస్‌పి

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

పోలీస్ సిబ్బంది శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్‌పి ఎస్‌వి మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. సిబ్బంది వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన (గ్రీవెన్స్-డేలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారి సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. సిబ్బంది తెలిపిన సమస్యలను ఎస్పీ విని, సత్వర పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిసి సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లపై నేడు సమీక్ష

ప్రజాశక్తి - మక్కువ

రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన పాలమాంబ జాతర జనవరి 27 28 29 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై శనివారం సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శంబర గ్రామాన్ని సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ శ్రీనివాస్‌తో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. శనివారం జరగనున్న సమీక్షకు గిరిజన సంక్షేమ మంత్రి, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్న సందర్భంగా ఏర్పాట్లపై పరిశీలించారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ వైశాలి

ప్రజాశక్తి
www.prajasakti.com

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐటిడిఎ పిఒ జగన్నాధ్, అధికారులు

హ్యాండీక్రాఫ్ట్స్ వీక్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - సీతంపేట

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 14 వరకు జరుగుతున్న హ్యాండీక్రాఫ్ట్స్ వీక్ సందర్భంగా అందుకు సంబంధించిన పోస్టర్లను ఐటిడిఏ పిఒ పవార్ సుష్మిల్ జగన్నాధ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ హ్యాండీక్రాఫ్ట్స్‌ను సీతంపేట ఏజెన్సీలో కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐటిడిఎ ఎపిఒ ఎస్‌వి గణేష్, డిప్యూటీ డిఇఒ గున్ను రామ్మోహన్‌రావు, ఇఇ రమాదేవి, డిపిఎం రమణ, ఎంపిడిఒ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని లక్కగూడ ప్రభుత్వ పాఠశాలలో నీరు, దాని ప్రాముఖ్యత అన్న అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. వ్యాసరచనలో ఏమిటి రాశారని విద్యార్థులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. నీరు ప్రజలకు జీవనాధారమని, ప్రకృతి సంపదకు, కాలుష్యం నివారణ, గాలి వాయువు వంటి అంశాలను వివరించారు. చిన్నతనంలో విద్యార్థులు వ్యాసరచనల పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కురుపాం ఎఎంసి చైర్మన్ కర్రక కళావతి, పాఠశాల హెచ్‌ఎం శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.

చేతివాటం చూపితే చర్యలు

ప్రజాశక్తి - వీరఘట్టం

ధాన్యం కొనుగోలులో చేతివాటం చూపితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ ఎఎస్ కామేశ్వరరావు వ్యాపారులను హెచ్చరించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు రైతు సేవా కేంద్రాలకు వచ్చి ధాన్యం విక్రయాలు జరుపుతారని, మధ్యలో వచ్చి రైతులను ఇబ్బంది పెట్టొద్దు అన్నారు. ఒకవేళ రైతుల నుంచి ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవితేజ, స్థానిక వ్యవసాయ అధికారి సౌజన్య, ఎస్సై జి.కళాధర్, వ్యాపారులు పాల్గొన్నారు.

సమస్యలపై బిసి సంక్షేమ మంత్రికి వినతి

ప్రజాశక్తి - కురుపాం

విజయవాడ సచివాలయంలో శుక్రవారం బిసి సంక్షేమ మంత్రి ఎస్.సవిత సమక్షంలో కాపు, కొప్పలవెలమ, క్షత్రియ, బ్రాహ్మణ, ఇతర సంఘాల డైరెక్టర్లు, కుల పెద్దలతో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయక్ కురుపాం నియోజకవర్గంలో బిసిలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన సంక్షేమ పథకాలు, సామాజిక వర్గాల అభివృద్ధి, బిసిల ఉపాధి-విద్యా అవకాశాల మంత్రితో చర్చించగా, సమస్యల పరిష్కారానికి ఆమె సానుకూలంగా స్పందించారని తెలిపారు.

విద్యార్థులకు సూచనలు ఇస్తున్న తహశీల్దార్ జయ

ఆత్మవిశ్వాసంతో చదివితే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - కురుపాం

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుకుంటేనే ఉత్తమ ఫలితాలు సాధించగలరని తహశీల్దార్ కె.జయ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చి చదువుతో పాటు క్రమశిక్షణ, నిబద్ధత, నిరంతర సాధన ఉండాలని, అలాంటి ప్రయత్నాలు మాత్రమే ఉత్తమ ఫలితాలకు దారి చూపుతాయని అన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల విద్యా పురోగతిపై దృష్టిపెట్టి మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.శంకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్యాలు అధిగమించేలా ఆరోగ్య సర్వేలు

ప్రజాశక్తి - గరుగుబిల్లి

ప్రజారోగ్యమే ధ్యేయంగా ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని జిల్లా ఎన్‌సిడి ఆర్‌బిఎస్‌కె అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు స్పష్టం చేశారు. చిలకాంలో శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి సంచార చికిత్సా వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. ఎంత మందికి శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు, చికిత్సా వివరాలు రికార్డులో పరిశీలించారు. బిపి, షుగరు మొదలగు దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యం ఏ మేరకు ఉంటుందో వైద్య పరీక్షల నివేదికలు పరిశీలించి హెచ్చు, తగ్గులు ఉన్న వారిని మందులు వేసుకున్న తీరు, ఆహార నియమావళిపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామస్తులతో మాట్లాడి ఆరోగ్య సమాచారం, వైద్య సేవలపై తెలుసుకున్నారు. వ్యాధి లక్షణాలు గుర్తించి నిర్దేశిత లక్ష్యాలు చేరాలని ఆదేశించారు. గ్రామంలో డ్రైడే డ్రైడే నిర్వహణ తీరు పరిశీలించి ఆవశ్యకతను తెలిపారు. విసిహెచ్ యాప్‌లో దోమల లార్వా ఉనికి ప్రదేశాలను అప్లోడ్ చేయాలన్నారు. మెరుగైన ఆరోగ్య సూత్రాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం 104 వాహనంలో మందులు, ఈసిజి పరికరము పనితీరుపై,పరీక్షలపై తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కె. కీర్తి ఎపిడెమిక్ ఇఒ వాసుదేవరావు, వైద్య సిబ్బంది దుర్గాభవాని, సోములమ్మ, కర్రియమ్మ, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి ముస్తాబైన భద్రగిరి సిహెచ్‌సి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ఏజెన్సీలో గిరిజనులకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో కొత్తగా నిర్మిస్తున్న భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం పనులు దాదాపు పూర్తయ్యాయి. 50 పడకల సదుపాయంతో సిహెచ్‌సి వివిధ రంగులతో అందంగా తీర్చిదిద్ది ప్రారంభానికి ముస్తాబైంది. ప్రస్తుతం ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం విద్యార్థులు, గిరిజన ప్రజలు రాకతో నిత్యం కిటకిటలాడుతుంది. బెడ్లు తక్కువ, రోగులు తాకిడి ఎక్కువగా ఉండడంతో ఒక్కొక్క మంచం మీద ఇద్దరు, ముగ్గురికి వైద్యమందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను నివారించేందుకు రోగులకు అన్ని రకాల సదుపాయాలతో పాటు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించారు. స్పందించిన ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభిస్తే వందలాది మంది రోగులకు అన్ని రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రజలు భావిస్తున్నారు.

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న భద్రగిరి సిహెచ్‌సి

నీటిని పొదుపు చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

భవిష్యత్తు అవసరాల కోసం వ్యవసాయంలో బంగారు భవిష్యత్తును చూడడం కోసం ప్రతి నీటి బొట్టును పొదుపు చేసుకుందామని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పిలుపునిచ్చారు. మండలంలోని లక్కగూడలో శుక్రవారం వాటర్ షెడ్ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి నీరు నిల్వ చేసే ప్రాంతంలో పుష్పార్చణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో పంటలు మరింత వృద్ధి సాధించేందుకు నీటి అవసరాలు ఎక్కువగా ఉంటాయని, వీటిని పొదుపు చేసుకుంటే వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేయవచ్చు అన్నారు. భూగర్భ జలాలను నిల్వ చేసుకోవడమే వాటర్ షెడ్ ముఖ్యోద్దేశ్యమన్నారు. దీనిలో భాగంగానే చెక్ డాములు, నీటిగుంతలు, కాంపొండ్లు తదితర ఇవన్నీ కూడా నిర్మించుకోవడానికి ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. నీటిని పొదుపు చేయడం ద్వారా మూడు పంటలు పండించుకునేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవచ్చని ఆమె అన్నారు. సేంద్రీయ పద్ధతుల్లో చిరుధాన్యాల పంటలు పండించేలా రైతులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వాటర్ షెడ్ మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటి విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫారంఫాండ్‌కు సంబంధించి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కర్రక కళావతి, మండల టిడిపి అధ్యక్షులు అడ్డాకుల నరేష్, ఐసిడిఎస్ పిడి కనకదుర్గ, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరిక జానకి, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్‌రావు, ఐసిడిఎస్ పిఒ విజయ గౌరీ, తహశీల్దార్ ఎన్.శేఖర్, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, ఎంఇఒలు, వాటర్ షెడ్ ప్రాజెక్టు ఆఫీసర్ రెడ్డి పోలినాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - సీతానగరం

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిఆర్‌డిఎ పీడీ ఎం.సుధారాణి అన్నారు. మండలంలోని చినబోగిలిలో శుక్రవారం పిఎంఇజిపి యూనిట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఎంఇజిపి యూనిట్లు మండలంలో ఇప్పటికే ఐదు ప్రారంభించామన్నారు. యూనిట్ విలువ రూ.5లక్షలని, ఇందులో 35శాతం సబ్సిడీ ఉంటుందని అన్నారు. ఈ యూనిట్ల కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ట్రైనింగ్‌లు అయ్యాయని మండల స్థాయిలో కూడా జరిగాయని, ఇప్పుడు గ్రామస్థాయిలో ట్రైనింగులు ఇచ్చి మహిళలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గుమ్మలక్ష్మీపురం, వీరఘట్టంలో మహిళా స్టాళ్లు ఉన్నాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఎపిఎం పి.భారతి, సిసిలు ఆనందరావు, సత్యంనాయుడు ఉన్నారు.

పాడి రైతుకు చెక్కును అందజేస్తున్న డిఆర్‌డిఎ పీడీ సుధారాణి

కొమరాడ : ప్రతి కుటుంబం ఆదర్శవంతంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అప్పుడే ప్రతి గ్రామంలోనూ పేదరికం లేని సమాజం సాధ్యమని డిఆర్‌డిఎ పీడీ ఎం.సుధారాణి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంసిఎల్‌పి విజన్ బిల్డింగ్ మెడ్యువల్ శిక్షణ కార్యక్రమం నాలుగు రోజు జరిగే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పేదరికం లేని సమాజం కోసం ప్రతి కుటుంబం కలలు కనడం, ఆ కలలను సహకారం చేసుకోవడం కుటుంబం, గ్రామం ఆదర్శవంతంగా మండలం ఆదర్శవంతంగా ఉండేలా మహిళలు అంతా కృషి చేయాలని కోరారు. శిక్షణ కార్యక్రమంలో ఫైనాన్స్ డిపిఎం ధర్మారావు, ఎపిఎం సురేష్, సిసిలు నాయక్, రమేష్, ఈశ్వరమ్మ, శారద, రామకృష్ణ, అప్పలనాయుడు, విఒఎలు, విఒ ప్రెసిడెంట్ లు మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

సేవలు సంతృప్తినిచ్చాయి

విశ్రాంత అసిస్టెంట్ అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ సాయి ప్రసాద్

సాయిప్రసాద్ దంపతులు

ప్రజాశక్తి- పార్వతీపురం టౌన్

స్థానిక ఎల్ఐసి పార్వతీపురం బ్రాంచ్ ఆఫీస్‌లో తమ తోటి ఉద్యోగులతోనూ, ఏజెంట్స్ తోనూ మమేకమై ట్రేడ్ యూనియన్ భావజాలంతో సుమారు 28 ఏళ్లు ఎల్ఐసిని ప్రజాపంథాలో విధులను నిర్వహించడం ఎంతో సంతృప్తి నిచ్చిందని విశ్రాంత అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంథా సాయిప్రసాద్ అన్నారు. గత నెలాఖరున ఉద్యోగ విరమణ చేసి
నేడు షష్ఠబ్ధి పూర్తి కార్యక్రమం సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే..

కీర్తిశేషులు తమన్న పంతులు, నాగరత్నం దంపతులకు పార్వతీపురంలో జన్మించాను. ప్రాథమిక విద్య మున్సిపల్ ఎలిమెంట్రీ స్కూల్లోనూ, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు జిజెసి బ్రాంచ్ హై స్కూల్, ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేశాను. విజయనగరం ఎమ్మార్ కాలేజీలో డిగ్రీ చదివాను. ఆంధ్ర యూనివర్సిటీలో పిజి పూర్తయింది. 1991 కాకినాడలో టీచర్ ట్రైనింగ్ కోర్సులు పూర్తయ్యాక పార్వతీపురంలోని సాంస్కృతిక పాఠశాలలో ఉచితంగా రెండేళ్లు పిల్లలకు విద్యాబోధన చేశాను. 1993 ఆగస్టులో టైపిస్ట్‌గా పార్వతీపురం ఎల్ఐసి బ్రాంచ్‌లో నా తొలిత ఉద్యోగ ప్రస్థానం ప్రారంభమైంది. ఇక్కడ 18 ఏళ్లు పనిచేసి 2011లో గరివిడికి బదిలీపై వెళ్లాను అక్కడ ఏడాది పనిచేసి తిరిగి ఎల్ఐసి పార్వతీపురం బ్రాంచ్‌కు తిరిగి వచ్చాను. 2022లో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉద్యోగోన్నతిపై సికింద్రాబాద్, భువనగిరి ఎల్ఐసి డివిజనల్ ఆఫీసుకు బదిలీ అయింది. మళ్లీ 2024 జనవరిలో పెందుర్తికి బదిలీపై వచ్చి 2025 నవంబర్ నెలాఖరున ఉద్యోగ విరమణ వరకు అక్కడనే విధులు నిర్వహించాను. నా 33 ఏళ్ల సర్వీస్‌లో 28 ఏళ్లు పార్వతీపురం ఎల్ఐసి కార్యాలయంలోనే విధులు నిర్వహించడం సంతోషంగా ఉంది.

1999-2003 మధ్యకాలంలో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో 21ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీసులు ఉండగా అందులో పలాస, పార్వతీపురం బ్రాంచ్ ఆఫీసుల నుండి 40శాతం బిజినెస్ చేసి ఎల్ఐసి ఆర్థిక అభివృద్ధిలో అప్పటి మేనేజర్లు ఎం.సత్య కుమార్, పిటి శేషాచారి, ఇఎ విశ్వరూప్ పర్యవేక్షణలో విధులు నిర్వహించడం సంతృప్తినిచ్చింది అన్నారు. అప్పటి చీఫ్ మేనేజర్ శ్రీకాంత్ సహాయ సహకారాలతో ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలందించడమే కాకుండా రక్తదాన శిబిరాలు కూడా నిర్వహించాం. వ్యక్తిగతంగా నేను 40సార్లకు పైగా రక్తదానం చేయడం ఆనందాన్నిచ్చింది. ఎల్ఐసి సామాజిక బాధ్యతగా ఉద్యోగులు, ఏజెంట్లు పనిచేయడం ట్రేడ్ యూనియన్ ఆర్గనైజేషన్‌లో ముందుండి నడపడం బాధ్యత తీసుకొని నడపడం సంతృప్తినిచ్చింది. ఈ క్రమంలోనే పార్వతీపురంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కీర్తిశేషులు రెడ్డి శ్రీరామ్మూర్తితో ఉద్యమ బాంధవ్యం ఏర్పడి కరోనా సమయంలో ఉద్యోగులు, ఏజెంట్లకు ఆర్థిక సహకారంతో పది ఏజెన్సీ గ్రామాలలో 800 మంది గిరిజన కుటుంబాలకు ఆరు విడతలగా ఆహారపు కిట్లను పంపిణీ చేయడంలో మంచి ఉద్యమ బాధ్యతలు స్ఫూర్తినిచ్చింది. ఈ స్ఫూర్తితో సదస్సులు, సెమినార్లు ఏర్పాటు చేసి ఎల్ఐసి ఉద్యోగుల్లో, ఏజెంట్లలో రాజకీయ చైతన్యం అవగాహన కల్పించడంలో ముందుండి పనిచేయడం సంతృప్తినిచ్చింది.

ప్రజాసంఘాల ఆధ్వర్యాన కరోనా సమయంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్న సాయిప్రసాద్

ఎల్ఐసి కార్యక్రమంలో భాగంగా బివి రాఘవులుతో...

పార్వతీపురం వాసి పల్లె శ్రీకాంత్ ఐఎఎస్‌కు సెలెక్ట్ అయిన సందర్భంగా ఎల్ఐసి ఆధ్వర్యంలో ఆయనతో విద్యార్థులకు మోటివేషన్ అవగాహన సదస్సులు నిర్వహించాం. 2002 అక్టోబర్లో జోనల్ స్థాయిలో ఐసిఇయూ 28వ వార్షిక మహాసభలు పార్వతీపురంలో నిర్వహించాం. అందులో కీర్తిశేషులు రెడ్డి శ్రీరామ్మూర్తి, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు సంపూర్ణ సహాయ సహకారాలతో విజయవంతం చేయడంలో ఎల్ఐసి ఉద్యోగుల్లో మంచి ఆదరణ లభించింది. 42బీమా గ్రామాలుగా ఎంపిక చేసి ఆయా గ్రామాలఅభివృద్ధికి ఎల్ఐసి నుండి 25 వేలు నుండి లక్ష వరకు ఆర్థిక సహాయంతో బీమా గ్రామాలకు తోడ్పాటు అందించడం, ఎల్ఐసి శాశ్వత భవనం, క్వాటర్స్ నిర్మాణంలో కూడా చీఫ్ మేనేజర్లతో పాటు భాగస్వామి కావడం సంతృప్తినిచ్చింది. ఎల్ఐసి పుట్టి 69 ఏళ్ల అవుతుంది. వామపక్ష భావజాలంలో ట్రేడ్ యూనియన్ అనుబంధంగా ఎఐఐఇఎ, ఐసిఇయు సంఘాల ఏర్పాటు ఎల్ఐసి ప్రైవేటైజేషన్ కాకుండా ప్రజల భాగస్వామ్యంతో అడ్డుకోవడం దేశ పురోగతికి ఎంతో తోడ్పాటును అందిస్తుంది. ఆ స్ఫూర్తితో నేడు ఉద్యోగ విరమణ చేసినప్పటికీ సామాజిక ఉద్యమ కార్యక్రమాల్లో పనిచేయడానికి సంకల్పిస్తున్నాను.

విజ్ఞానంతోనే విజయశిఖరాలు : జెవివి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

విజ్ఞానంతోనే విజయ శిఖరాలను చేరుకోగలమని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు పట్టణంలో గల గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆయన సెల్ఫోన్ వినియోగం, పిల్లల్లో కొరవడుతున్న నైతిక విలువలు, తల్లిదండ్రులు, టీచర్ల పెద్దల పట్ల కానరాని గౌరవభావం తదితర అంశాలపై చర్చించారు. సెల్ ఫోన్ కత్తికంటే పదునైందన్నారు. చెడు, మంచికి రెండింటికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు అధికంగా సెల్ఫోన్ను చెడుకె ఉపయోగిస్తున్నారని, దాని ప్రభావమే విద్యార్థుల్లో నైతిక విలువలు కనబడడం లేదన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల పెద్దల పట్ల గౌరవం లేకుండా పోతుందని, దీన్ని ఏ విధంగా కంట్రోల్ చేయాలో కొన్ని ఆటల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు. చదువుకున్న విషయం గుర్తుండాలంటే ఏం చేయాలో అన్న అంశంపై విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చారు.

ఆదివాసీల అభివృద్ధిపై నిర్లక్ష్యం

ఆదివాసీల అభివృద్ధిని పాలకులు కోరుకోవడం లేదని, ఆదివాసీల చైతన్యంతోనే అభివృద్ధి సాధ్యమని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం జట్టు ఆశ్రమంలో జన విజ్ఞాన వేదిక మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యాన గిరిజన అభివృద్ధిపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవి నుంచి గిరిజనులను దూరం చేసి, అడవుల్లో ఉండే ఖనిజ సంపదను కార్పొరేట్ పెద్దలకు అమ్మేందుకు పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడవిపై అన్ని హక్కులు ఆదివాసీలదేనని రాజ్యాంగ చెబుతుంటే ఆ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. అడవులపై సర్వ హక్కులు ఆదివాసీలదేనని అన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పివికే మణికుమార్, ప్రిన్సిపల్ ఎంవిఎస్ శర్మ, జెవివి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రంజిత్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు గంటేడ గౌరునాయుడు, అధ్యక్షుడు వంగలి దాలి నాయుడు, ప్రధాన కార్యదర్శి దనాల చంద్రమౌళి, నాగార్జున, మల్లేష్, సురేష్, జనార్ధన్ భగవాన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ సిబ్బంది దాడులు

కురుపాం : నవోదయం 2.0 కార్యక్రమంలో ఆంధ్రా- ఒడివా సరిహద్దు గ్రామమైన సందుబడి, తంబలబై, రేగలపాడు ప్రాంతాల్లో ఎక్సైజ్‌శాఖ నాటు సారా తయారీ స్థావరాలపై శుక్రవారం ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎ.సంతోష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు కురుపాం ఎక్సైజ్ సీఐ పి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడిలో 8,900 లీటర్ల పులిసిన ఊట, 70 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని సారాయి తయారీకి ఉన్న సామాగ్రిని ధ్వంసం చేశామని, నాటు సారా అక్రమాలపై ఫిర్యాదులకు 6302936599 నంబర్ ద్వారా సమాచారం తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రాన్స్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వివి శేఖర్ బాబు, బోర్డు మొబైల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజు, ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్సై రాజేశ్వరి, కురుపాం ఎక్సైజ్ ఎస్ఐ జె.రాజశేఖర్, రాజం, పాలకొండ, చీపురుపల్లి ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

ఎన్‌సిపిఎల్ వంటి పెద్ద కంపెనీ ద్వారా మన్యం జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మండలంలోని పుట్టూరులో శుక్రవారం ఎన్‌సిపిఎల్ ఆధ్వర్యాన సిఎస్ఆర్‌లో భాగంగా అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, ఎన్‌సిపిఎల్ వారు జిల్లాకు ఆరు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అందులో నాలుగు కేవలం పార్వతీపురం నియోజకవర్గంలో నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. అంతేకాక ఈ కంపెనీ అంబులెన్స్, బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారన్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రతి గ్రామంలో అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తుందన్నారు. ఎన్‌సిపిఎల్ కంపెనీ ప్రతినిధి సి.రవికుమార్ మాట్లాడుతూ తమ కంపెనీ ఆధ్వర్యాన శ్రీకాకుళం జిల్లా కొవ్వాడలో అణువిద్యుత్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే సిఎస్ఆర్ నిధులను తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. సిఎస్ఆర్ నిధులతో గతేడాది జిల్లా ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు, పలు గ్రామాల్లో సోలార్ వీధిలైట్లు, జిల్లాలో ఆరు అంగన్వాడీ భవనాలను నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.26లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తామన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో 4, కురుపాం, పాలకొండ నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున నిర్మాణం చేపడుతున్నామన్నారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. స్మశాన వాటిక కావాలని, చిట్టిగెడ్డ వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మించాలని, గెడ్డ అవతల ఉన్న పొలాలకు వెళ్లేందుకు రోడ్డు వేయించాలని దళితులు, గ్రామస్తులు కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎన్‌సిపిఎల్ కంపెనీ సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - కొమరాడ

మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎంపిడిఒ ఎస్.రమేష్ అన్నారు. మండలంలోని గిరి శిఖర పంచాయతీ గుణదతీలేసులోని బిన్నిడిలో ఎస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉపాధి హామీ, అన్న దాత సుఖీభవ, తల్లికి వందనం, పెన్షన్లు వంటి పలు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ పథకాలకు అర్హత ఉండి మంజూరు కానీ వివరాలు అధికారుల దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. అన్నదాత సుఖీభవ డబ్బులు రాని వారు, ఉపాధి కార్డులు కొత్తవి మంజూరు, పెన్షన్లు మంజూరుకు, రెవెన్యూ సమస్యలు ముఖ్యంగా సాగు చేస్తున్న భూ సర్వే చేసి పట్టాల కోసం కొండపోడ